ప్రాజెక్ట్ ASIATICA వెబ్‌సైట్

ప్రాజెక్ట్ ASIATICA
(ఆసియా సంబంధిత అమెరికన్లు, స్థానిక హవాయియన్లు మరియు ఇతర పసిఫిక్ ద్వీపాలకు చెందినవారు)

ఆంకాలజీ (క్యాన్సర్ సంబంధిత) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఓ ఈ సీ) ప్రాజెక్ట్ ఆసియాటికా అనేది ఆసియా సంబంధిత అమెరికన్, స్థానిక హవాయి మరియు ఇతర పసిఫిక్ ద్వీపవాసులు (ఏ ఏ & ఎన్ ఎచ్ పి ఐ ) క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు ఏకాగ్రత మరియు అవగాహనను తీసుకురావడానికి ఒక ముందడుగు.

2020 యునైటెడ్ స్టేట్స్ జనాభా లెక్కల ప్రకారం, 20 మిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలు ఏ ఏ లేదా ఎన్ ఎచ్ పి ఐ కమ్యూనిటీలలో భాగంగా ఉన్నట్లుగుర్తించడం జరిగింది. అయితే యూ ఎస్ లోని ఇతర జనాభాకు గుండె జబ్బులు మరణానికి ప్రధాన కారణం అయినప్పటికీ, ఏ ఏ & ఎన్ ఎచ్ పి ఐ సంఘాల సభ్యుల మరణానికి ప్రధాన కారణం క్యాన్సర్.

ఎన్ ఎచ్ పి ఐ  ఏ ఏ సంఘానికి భిన్నంగా ఉంటుంది - ఇవి రెండూ వాటి సంబంధిత సొంత ముఖ్యమైన మరియు ప్రత్యేకమైన ఆరోగ్య సంరక్షణ సవాళ్లు మరియు అసమానతలను ఎదురుకుంటున్నాయి, ప్రత్యేకించి క్యాన్సర్ నిర్ధారణ వెలుగులో వచ్చే సమస్యలు. ప్రాజెక్ట్ ASIATICA ముఖ్యంగా న్యాయ, పరిశోధిత, మరియు పద్ధతుల మీద కేంద్రితమై ఉంటాయి, అంతే కాకుండా కాన్సర్ తో బాధ పడుతున్న ఏ ఏ & ఎన్ ఎచ్ పి ఐ రోగులు ఎదుర్కొనే అవగాహన సంబంధిత సమస్యల మీద కేంద్రీకృతం అవ్వడం ముఖ్య లక్ష్యంగా చేసుకొని ఉంటుంది.

అక్టోబర్ 1997లో, ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మరియు బడ్జెట్ అనుసరించినదాని ప్రకారం  ఇంటరాజెన్సీ కమిటీ ఫర్ ది రివ్యూ అఫ్ ది రేషియల్ అండ్ ఎత్నిక్ స్టాండర్డ్స్ ఆసియా లేదా పసిఫిక్ ద్వీపవాసుల వర్గాన్ని "ఆసియన్" మరియు "స్థానిక హవాయి లేదా ఇతర పసిఫిక్ ద్వీపవాసులు" అని రెండు వేర్వేరు వర్గాలుగా విభజించారు.

అయినప్పటికీ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఎన్ ఎచ్ పి ఐ రోగులు ఆంకాలజీ క్లినికల్ ట్రయల్స్ మరియు ఆంకాలజీ పరిశోధనలలో తక్కువగా

ప్రాతినిధ్యం వహిస్తున్నారు మరియు క్యాన్సర్‌తో బాధ పడుతున్నవారు అధ్వాన్నమైన ఫలితాలను కలిగి ఉన్నారు.

ఏ ఏ సంఘంలో, నిర్దిష్ట క్యాన్సర్లకు స్క్రీనింగ్ రేట్లు తక్కువగా ఉన్నాయి. క్యాన్సర్ నిర్ధారణ జరిగిన తర్వాత, చికిత్స కోసం హెల్త్‌కేర్ అమరికను నావిగేట్ చేయడం అనేది ప్రస్తుత ఆంకాలజీ హెల్త్‌కేర్ అసమానతల వెలుగులో దాని స్వంత సవాళ్లను ఎదుర్కొంటుంది. ప్రత్యేకించి, వీటిలో సాంస్కృతిక, భాష మరియు అనుమతుల విషయంలో అడ్డంకులు ఉన్నాయి.

క్యాన్సర్ పబ్లిక్ ప్యానెల్ చర్చలపై ఓ సీ ఈ క్రింది సంభాషణలను నిర్వహించింది, ఇది కొనసాగుతున్న కొన్ని సవాళ్లను ముఖ్యాంశం చేసింది:

జూలై 29, 2021: క్యాన్సర్‌పై సంభాషణలు – ఆసియా సంబంధిత అమెరికన్ మరియు పసిఫిక్ ఐలాండర్ సంఘాలలో న్యాయాన్ని అభివృద్ధి చేయడం: జాత్యహంకారం మరియు అన్యాయం

మార్చి 28, 2023: క్యాన్సర్‌పై సంభాషణలు – క్యాన్సర్‌తో బాధపడుతున్న ఏ ఏ & ఎన్ ఎచ్ పి ఐ రోగులకు మరింత సమానమైన భవిష్యత్తును అందించడం

ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఏ ఏ & ఎన్ ఎచ్ పి ఐ సంఘాలు మరియు ఇతర వాటాదారులతో మరింత సన్నిహితంగా ఉండటానికి ఓ సీ ఈ ఎదురుచూస్తోంది. ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించి ఏవైనా విచారణల కోసం, దయచేసి projectASIATICA@fda.hhs.gov ని సంప్రదించండి.

మరింత సమాచారం:
ఆంకాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్
ఓ సీ ఈ ప్రాజెక్ట్ కమ్యూనిటీ
క్యాన్సర్ పై సంభాషణలు